



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

మంగళవారం 29 అక్టోబర్ 2024

- ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు
- బైక్ ర్యాలీలతో హోరెత్తిన ఉమ్మడి ఖమ్మంజిల్లా
- రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ
- కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం
- ముగింపు రోజు విజేతలకు పొంగులేటి చేతుల మీదుగా బహుమతుల పంపిణీ

# వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు!



**పాలేరు అక్టోబర్ 28 ప్రజా జ్యోతి**

వర్ధిల్లు వెయ్యేళ్లు. జీవించు నూరేళ్లు. తరించే నీవాళ్లు. స్మరిస్తూ అయినోళ్లు. నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హోరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలు, భారీ హోర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతి పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన- మిగతా9లో

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

### 19వ డివిజన్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 19వ డివిజన్ ఏకలవ్య నగర్, బోనకల్ రోడ్ నెంబర్-7 నందు టి.యు.ఎఫ్. ఐ.డి సి. నిధులు ఒక కోటి 55 లక్షలతో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, లెవెలింగ్ సరిగ్గా ఉండాలని అన్నారు. రోడ్డు వెడల్పు వర్క్ ఆర్డర్ ప్రకారం చేపట్టాలని, పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ గణేష్, 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ, కార్పొరేటర్ కమర్తపు మురళీ, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు...ఎంఎల్ఏ మట్టా.

## 500 బోనస్ కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం.

సత్తుపల్లి అక్టోబర్28 ప్రజా జ్యోతి.: పట్టణంలోని అయ్యగారి పేటలో సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వము అని,రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారుల చేతిలో పెట్టి మోసపోవద్దని,ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనటమే కాకుండా ,500 రూపాయలు బోనస్ కూడా ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రేవంతన్న ప్రభుత్వము అని, రైతుని తెలంగాణ రాష్ట్రంలో రాజుగా చూడటమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. సన్న రకానికి 2320, కామన్ 2300 రూపాయలను క్వింటాకు అందజేస్తుందని,ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు,ఐకెపి ఎపిఎం సుబ్బారావు,సీఈవో సతీష్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్



బాబు, చల్లగొల్ల కృష్ణయ్య,గాదె చెన్నారావు,కొల్లి నరసింహారావు,కమల్ పాషా, బొంతు వేణు,నాగళ్ల ప్రసాద్,మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి. ఇమ్మినేని ప్రసాద్, రఫీ, మారేశ్వరరావు, విజయ్, సతీష్ కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి







## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్


ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్, డా. పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన ఎన్. శ్యామ్ కుమార్ డిగ్రీ ఉత్తీర్ణత సాధించానని, 50 శాతం వైకల్యం ఉందని తనకు ఎక్కడైనా ప్రైవేట్ లో కూర్చుని చేసుకునే ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బోనకల్లు మండలం గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన తమ్మారపు సామ్రాజ్యం కేంద్ర ప్రభుత్వ స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ పొందుతున్నానని, తనకు ప్రభుత్వం నాలుగు ఎకరాల భూమి ఇచ్చిందని దానిని అమ్ముకునేందుకు ఎన్.ఓ.సి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ రికార్డులను వెరిఫై చేసి 7 రోజులలో రిపోర్ట్ చేయాలనీ కలెక్టర్ సూచించారు.చింతకాని మండలం సీతంపేట గ్రామానికి చెందిన వెగ్గళం సాహితీ తాను బీటెక్ పాస్ అయ్యానని, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో రికార్డ్ అసిస్టెంట్ పోస్టును ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కు రాస్తూ పరిశీలించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ, వానాకాలం యాసంగి రైతు భరోసా నిధులు, సన్న రకంతో పాటు దొడ్డు రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్, మిగిలిన పంటలకు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా బోనస్ వెంటనే ప్రకటించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా రెవెన్యూ అధికారికి రాస్తూ ప్రభుత్వానికి దరఖాస్తు పంపాలని కలెక్టర్ సూచించారు.వైరా మండలానికి చెందిన దివ్యాంగులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎర్రుపాలెం మండలం సభినవీడు గ్రామానికి చెందిన చిన్నం రత్తయ్య ప్రమాదం కారణంగా తన ఎడమ కాలు తీసివేయడం జరిగిందని, తనకు సదరన్ స్లాట్ బుకింగ్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తు తదుపరి సదరన్ క్యాంపులో స్లాట్ బుక్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం రాజేశ్వరి, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం.



సత్తుపల్లి అక్టోబర్28 ప్రజా జ్యోతి.: సత్తుపల్లి ఆర్టీసీ డిపో లో సూచనలు,సలహాలు, మెరుగైన సౌకర్యాలు, ప్రజలకు కల్పించేందుకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం ను మంగళవారం సాయంత్రం 4:00గంటల నుండి 5 గంటల వరకు నిర్వహిస్తున్నామని,ఆర్టీసీ డిఎం యు.రాజ్యలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు,ఏ ప్రాంతంలోనైనా ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకురావడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినామని, ఏమైనా ఫిర్యాదులు సలహాలు ఇవ్వాలంటే 9959 225962 ఈ నెంబర్ కు ఫోన్ చేసి నేరుగా డీఎం తో మాట్లాడాలని కోరారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపో అభివృద్ధి పదంలో నడిపేందుకు,మీ సూచనలు, సలహాలు,స్వీకరించటానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# చీకటి ధర్మయ్య కు మంత్రి తుమ్మల నివాళి.



సత్తుపల్లి అక్టోబర్28 ప్రజా జ్యోతి.: పట్టణంలోని గుడిపాడు రోడ్ లో చీకటి ధర్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఆయన దిశ దినకర్మ ఏర్పాటు చేయగా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్,చల్లగుండ్ల నరసింహారావు,దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు,చీకటి రామారావు,పెద్దిని నాగభూషణం, కమల్ పాషా,రఫీ, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, బత్తుల భరత్ కుమార్,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# హైదరాబాద్ సిటీ లో ఇంటి వద్దకే ఆర్టీసీ లాజిస్టిక్ సేవలు.....డి.ఎం.

## సిటీ లో ఇంటి వద్దకే సేవలు ప్రారంభించిన ఆర్టీసీ.

సత్తుపల్లి అక్టోబర్28 ప్రజా జ్యోతి. : హైదరాబాద్ సిటీ లోఆర్టీసీ లాజిస్టిక్ పార్సిల్ లను ఇకనుండి ఇంటి వద్దకే అందించనున్నట్లు, సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి సోమవారం తెలిపారు. రాజధాని నగరంలో 31 ప్రాంతాల్లో వినియోగదారులకు ఈ అవకాశం కల్పించినట్లు ఆమె వివరించారు.సత్తుపల్లి డిపో పరిధిలోని పార్శీలను బుకింగ్ చేసుకునే వినియోగదారులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సందర్భంగా కోరారు. ఇందుకుగాను పార్సిల్ బుకింగ్ చేసేవారు, తప్పనిసరిగా పూర్తి చిరునామాతో పాటు,పిన్ కోడ్ నంబర్ బుకింగ్ కేంద్రాల వద్ద తెలియచేయాల్సి ఉంటుందని,ఆమె స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు సత్తుపల్లి డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ మునీర్ పాషా 9154298585 ను సంప్రదించాలని ఆమె తెలిపినారు.

# చిట్టచివరి లబ్దిదారునికి ప్రభుత్వ ఫలాలు అందించాలి..





జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

జిల్లాకు క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చిన ఏఐఎస్, సిసిఎస్- 2024 అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :అర్హత గల చిట్టచివరి లబ్దిదారునికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్-2024 అధికారులకు, తెలంగాణ డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ సంస్థచే ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ లో భాగంగా జిల్లాలో క్షేత్ర పరిశీలనకు వచ్చిన అధికారులతో కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సమావేశ మయ్యారు.జిల్లాలో విద్య, వైద్య పరంగా తీసుకున్న చర్యలు గురించి కలెక్టర్ అధికారులకు వివరించారు. పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు కు తీసుకున్న చర్యల గురించి కలెక్టర్ వివరించారు. మధ్యాహ్న భోజనం, అధికారుల పర్యవేక్షణ గురించి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సదుపాయాలు, ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్న తీరును వివరించారు.అధికారులు ప్రజలకు సేవలు అందించడానికి ఎంతో అవకాశమున్నదని, నేనేం చేస్తున్నాను, సమాజం నా నుండి ఏం ఆశిస్తున్నది, నా పరిధిలో ఏం చేయగలను అన్నది ఆలోచించాలన్నారు.ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉన్నప్పుడే విధుల నిర్వహణ చేయగలమని, వృత్తికి న్యాయం చేయగలమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ కు జిల్లాకు వచ్చిన ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం, ఈ నెల 21 నుండి 28 వరకు 8 రోజుల పాటు జిల్లాలో క్షేత్ర పరిశీలన చేసినట్లు, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, కార్యాలయాల్లో ప్రజలకు అందుతున్న సేవలు, సౌకర్యాల గురించి తమ పరిశీలనలో ఎదురైనా అనుభవాలను కలెక్టర్ తో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఎంసిహెచ్ఆర్డి ప్రాంతీయ శిక్షణ కేంద్ర మేనేజర్ ఆనంద్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ రాగమయిని సన్మానించిన రవిశంకర్ దంపతులు..



తల్లాడ, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ పట్టణంలోని శివాలయంకు వెళ్ళే దారిలో నూతనంగా ఏర్పాటు చేసిన శబరీ వాటర్ ప్లాంట్ ను సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం ప్రారంభించారు. నిర్వాహకులు బచ్చుపల్లి రవిశంకర్ ప్లాంటును నూతనంగా నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరుని అందించి ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను రవిశంకర్, సరిత దంపతులు శాలువాలు పూలమాలలతో సన్మానించి, సత్కరించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైరా మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతి రెడ్డి, కటికి కిరణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ తాళ్ళ జోసెఫ్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంచేందుకే వర్క్ షాప్... డాక్టర్.చలసాని.




సత్తుపల్లి అక్టోబర్28 ప్రజా జ్యోతి. : మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అటానుమస్ కళాశాలలో సోమవారం వర్క్ షాపును కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ ప్రారంభించారు. ఈ వర్క్ షాప్ మూడు రోజులపాటు ఉంటుందని,ఇది సి.ఎస్.సి 3వ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఉపయోగపడుతుందని ఉద్దేశంతో,ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెంటర్ సాయి పవన్, బ్రైన్ విజిన్ సొల్యూషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్,మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అనే విషయాలతో విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంచేందుకు, ప్రాజెక్ట్ ల రూపకల్పన,సైథాన్ ప్రోగ్రాం పై విశ్లేషణ,కోడింగ్ నేర్చుకోవడం లో మెలకువలు నేర్పించ బడతాయి. ఇలాంటి టెక్నికల్ ప్రోగ్రాంలో విద్యార్థులు పాల్గొని నాలెడ్జిని పెంపొందించుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్రారావు, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్. జాకీర్ హుస్సేన్, సి.ఎస్.సి విభాగ అధినేత మరేశ్వరరావు,వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సానిటేషన్ విసిట్ చేసిన మున్సిపల్ కమిషనర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :శానిటేషన్ విజిట్ లో భాగంగా మున్సిపల్ కమిషనర్ గారు 19 డివిజన్లోని శానిటేషన్ వర్కర్లతో మాట్లాడుతూ మీరు ఉదయం రోజు ఎన్ని గంటలకు వస్తున్నారు మధ్యాహ్నం ఎన్ని గంటలకి వెళ్ళిపోతున్నారనేది అడిగి తెలుసుకోవడం జరిగింది ఒకరు యూనిఫామ్ వేసుకోనందున యూనిఫామ్ ఎందుకు వేసుకోలేదని మీరు పని చేసేటప్పుడు కచ్చితంగా బూట్లు యూనిఫామ్ ధరించి జాగ్రత్తలు తీసుకొని పనిచేయాలని అన్నారు ఆ డివిజన్ జవాన్ తో మాట్లాడుతూ అటెండెన్స్ రిజిస్టర్ ని పరిశీలించడం జరిగినది ఈరోజు ఎంతమంది వర్కర్స్ వచ్చారు ఎంతమంది రాలేదు వచ్చినవారు ఎక్కడ ఎక్కడ పని చేయించారు డివిజన్లో కాలువలు తీయటానికి ఎంత మందిని పెట్టారు ట్రాక్టర్ కి ఎంతమందిని ఉంచారు రోడ్లు శుభ్రపరచడానికి ఎంత మందిని ఉంచారనేది అడిగి తెలుసుకోవడం జరిగింది ప్రతిరోజు శానిటేషన్ ప్లాన్ ని ఏ విధంగా అమలుపరుస్తున్నారనేది జవాన్ ని అడిగి తెలుసుకున్నారు జవాన్ కూడా బూట్లు ధరించకుండా ఉన్నందున తప్పనిసరిగా బూట్లు ధరించి డ్యూటీ కి రావాలని అన్నారు మీరు బూట్లు వేసుకొని వర్కర్స్ కూడా వేసుకునేలా చూడాలని చెప్పడం జరిగినది ఆ డివిజన్ సంబంధించిన ఎస్ ఐ తో మాట్లాడుతూ రోజుకు ఎన్నిసార్లు అటెండెన్స్ తీసుకుంటున్నారు అని అడగ్గా రోజుకు రెండుసార్లు తీసుకుంటున్నామని ఎస్సై మల్లయ్య గారు సమాధానం ఇవ్వడం జరిగినది రోజుకి మూడుసార్లు అటెండెన్స్ తీసుకోవాలని ఉదయం వచ్చినప్పుడు మరల టిఫిన్ తిని మళ్లీ పనికి ఎక్కినప్పుడు మరలా డ్యూటీ దిగిపోయి వెళ్లేటప్పుడు ఇలా మూడుసార్లు అటెండెన్స్ తీసుకోవాలని చెప్పారు.

## పోలంపల్లిలోఘనంగా పొంగులేటి పుట్టినరోజు వేడుకలు.



నిరుపేదలకు బియ్యం, నిత్యావసరాలు పంపిణీ.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ.

వృద్ధులకు పండ్లు, బిస్కెట్ పంపిణి.

కారేపల్లి, అక్టోబర్ 28 ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని పొలంపల్లి గ్రామపంచాయతి లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారం తో దారావత్ హేమలత, %ూా=% యూత్ అధ్యక్షులు జరుపుల ధోని నాయక్, కాంగ్రెస్ నాయకులు, యూత్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా గ్రామం లోనీ 15 నిరుపేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలు, గ్రామంలోని పొలంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, అంగన్వాడీ విద్యార్థులకు బిస్కెట్, పెన్నులు అట వస్తువులు, వృద్దులకు పండ్లు, బిస్కెట్ లు పంపిణి చేశారు. గ్రామ సెంటర్ లో భారీ కేక్ కట్ చేశారు .ఈ సందర్బంగా శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన సేవ కార్యక్రమలను ప్రజలకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమం గుగులోత్ నవీన్, గుగులోత్ లక్ష్మణ్, లకావత్ రమేష్, పండు, గుగులోత్ సర్వాన్, దారావత్ వీరన్న, వంకుడోత్ ప్రేమ్ కుమార్, బాదావత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పశు గణన కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలి....




## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## 21వ అఖిల భారత పశుగణన వివరాల నమోదు గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :జిల్లాలో పశు గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 21వ అఖిల భారత పశు గణన 2024 గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంపద అత్యంత కీలకమని, పశు గణనను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పశువుల వివరాలను సేకరించి పశు గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ గోడ ప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వేణు మనోహర్, డిఆర్వో రాజేశ్వరి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో



## మాలల విస్తృతస్థాయి సమావేశం విజయవంతం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం నియోజకవర్గం రఘునాధపాలెం మండలం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొట్టే సుధాకర్, ఖమ్మం నగర ఉపాధ్యక్షులు తలారి రాధాకృష్ణ, ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య, కో కన్వీనర్ చింతల రవి, రఘునాధపాలెం మాజీ సర్పంచ్ రెంటాల ప్రసాద్ ఆధ్వర్యంలో మాలల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో రఘునాధపాలెం గ్రామములో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం మాల కులస్తులు చైతన్యవంతులై కదం తొక్కి, నడుము బిగించి మాలల ఉద్యమం కోసం మనకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకుని మాల మహానాడు మీటింగ్ కి హాజరైన రఘునాథపాలెం మండల మాలవాసులు మండల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేశారు మండల అధ్యక్షుడు ఆంతోటి బుచ్చయ్య ఉపాధ్యక్షుడు బాబురావు సుదర్శన్ చానయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం ఉపేందర్ గౌరవ సలహాదారుడు రెంటలప్రసాద్ రామారా దర శ్యామ్ తధీతరుల్ పాలుగొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను త్వరగా చర్యలు చేపట్టాలి



## మున్సిపల్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ప్రజావాణికి వచ్చిన వచ్చినటువంటి దరఖాస్తులు త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ మున్సిపల్ అధికారులను ఆదేశించడం జరిగినది సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్ మున్సిపల్ అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించారు బైపాస్ రోడ్ లో నివసిస్తున్నటువంటి ఒక ఇంటి యజమాని తమ ఇంటి వెనకాల పాత ఇనుపబట్టు వారు ప్రతివారం ప్లాస్టిక్ నీ తగలబెడుతూ ఉండటం వల్ల బాగా పొగ వస్తున్నారు అధికారులకు చెప్పిన వినిపించుకోవట్లేదు అని




చెప్పగా సానిటరీ సూపర్వైజర్ ని పిలిచి ఆ దుకాణం కి వెళ్లి చెప్పి ఫైన్ విధించాలని చెప్పగా సానిటరీ సూపర్వై జర్ కి రెండు రోజుల క్రితమే ఫైన్ వేసామని మరల తగలబెడితే చర్యలు తీసుకుంటామని చెప్పామని కమిషనర్ కి వివరించడం జరిగినది.రాపర్తి నగర్ నుంచి ఒక ఇంటి యజమానులు ఇంటి ఎదురుగా వారు పశువుల పెంపకం చేపడుతున్నారు ఆ పశువులను పెంచుతున్నవారు ఆ పెండని గడ్డిని శుభ్రం చేయకుండా మొత్తం కలవలోకి పడేస్తున్నందున దోమలు వస్తున్నాయని కంప్లైంట్ అవి శుభ్రం చేపిస్తామని శాలరీ సూపర్వైజర్ చెప్పడం జరిగింది.రెవెన్యూ కంప్లైంట్స్ ఈరోజు మొత్తం 22 రాగా రెవెన్యూ కంప్లైంట్స్ ఎక్కువగా వస్తున్నందున ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి అవి పరిష్కరించేలా చర్యలు చేపట్టారని ఆరో ని ఆదేశించారు.

# ఏ.టి.సి. కోర్సుల అడ్మిషన్లకు రేపే తుది గడువు

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

## 172 సీట్లకు గాను సోమవారం నాటికి 25 సీట్లు ఖాళీ..

## అదనపు కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం జిల్లాలోని ఐటిఐ లలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాల కొరకు అక్టోబర్ 30 తుది గడువు అని, ప్రవేశానికి ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, మన జిల్లాలో ఉన్న ఐటిఐలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరై, 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. సోమవారం నాటికి 172 సీట్లలో 147 సీట్లు భర్తీ కాగా, 25 సీట్లు మాత్రమే ఖాళీ ఉన్నట్లు, ఈ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఖచ్చితంగా వుంటాయని అదనపు కలెక్టర్ అన్నారు.10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టీజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్సులు, రెండు సంవత్సరాల కాలపరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని తెలిపారు.అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం ttps://iti.telangana.gov.in ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్) ఖమ్మం ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9100852344, 7095739332 లకు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మువ్వా యూత్ ఆధ్వర్యంలో పొంగులేటి జన్మదిన వేడుకలు.





రోగులకు పాలు పండ్లు పంపిణీ చేసిన మువ్వా అనుచరులు.

సత్తుపల్లి అక్టోబర్28 ప్రజా జ్యోతి. : జనహృదయనేత, ప్రియతమ నాయకుడు, అందరికీ ఆపద్బాంధవుడు లాంటి,తెలంగాణ రాష్ట్ర, రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మువ్వా క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ అభినందనలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకుపాలు, పండ్లు,బ్రెడ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనసున్న మహారాజు జన్మదిన వేడుకలు జరుపుకోవడం అదృష్టమని, ఇలాంటి వ్యక్తులు నిండు నూరేళ్లు హాయిగా ఉండాలని, ప్రజలకు ఎంతో ఉపయోగపడాలని వారి సేవలు ప్రతి ఒక్కరు వినియోగించుకున్నారని, మహనీయుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తూరు కోటేశ్వరరావు, దొడ్డ కిషోర్,మధు,ధారావత్ నాగరాజు,కాల్నేని సాయి, మిద్దె రామకృష్ణ,నాగళ్ళ భాస్కర్,ఉదయ్,పూచి గోవర్ధన్,భోగి వీరస్వామి, మారుతి బాబురావు, గంటా విష్ణు,రాజిని రాజేష్, కాంతారావు,కిరణ్, తిరుమలరావు,మహేష్ తదితరులున్నారు.

# ఘనంగా పొంగిలేటి జన్మదిన వేడుకలు.



సత్తుపల్లి అక్టోబర్28 ప్రజా జ్యోతి.: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా మండల పరిధిలోని గంగారం రింగ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలు అన్నపనేని రాంబాబు ఆధ్వర్యంలో ఈ ఏర్పాటు చేశారు. కేక్ కటింగ్ చేసి ఒకరినొకరు తినిపించుకొని జన్మదిన శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా నాయకుడు, ప్రజల్లో ఉండే మనిషికి జన్మదిన శుభాకాంక్షలు జరుపుకోవడం ఆనందంగా ఉందని,కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి తోడుగా ఉండే మహనీయుడు,నిండు నూరేళ్లు చల్లగా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు), మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు,సాంబ,సుభాని,రాంబాబు,వేణు,సాయి,యాకోబు,రాజేష్ తదితరులు ఉన్నారు.

# రైతును రాజుగా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.. ఎమ్మెల్యే రాగమయి





## 500 బోనస్ కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

కల్లూరు అక్టోబర్ 28(ప్రజా జ్యోతి): మండల పరిధి పుల్లయ్య బంజర గ్రామపంచాయతీలో గల శివాలయ ప్రాంగణంలో మల్లిక గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఐకెపి డిఆర్డిఏ ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వము అని,రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారుల చేతిలో పెట్టి మోసపోవద్దని,ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనటమే కాకుండా,500 రూపాయలు బోనస్ కూడా ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రేవంతన్న ప్రభుత్వమని,రైతుని తెలంగాణ రాష్ట్రంలో రాజుగా చూడటమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. సన్న రకం ధాన్యానికి 2320,కామన్ గ్రేడ్ ముతక రకానికి 2300 రూపాయలను క్వింటాకు అందజేస్తుందని,నేరుగా రైతుల అకౌంట్లోనే డబ్బులు పడే విధంగా ఏర్పాటు చేశామని,ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, ఏఎంసి డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు,మండల స్పెషల్ ఆఫీసర్ మార్క్ఫెడ్ నరసింహారావు,మండల అధికారులు తహసిల్దార్ పులి సాంబశివుడు,ఎంపీడీవో దాసరి చంద్రశేఖర్,వ్యవసాయ అధికారి ఎం రూప,ఎంపీఓ సురేష్ బాబు ఏపీఎం.ఎం వెంకట్రామారావు,లక్కినేని రమేష్,పెద్ద బోయిన శ్రీనివాసరావు,సుబ్బారావు,మట్ట రామకృష్ణ ,కృష్ణారెడ్డి,కుక్కా రాణ,తాళ్ల వెంకటేశ్వర్లు,కర్నాటి రామకృష్ణారెడ్డి, మాజీ వార్డు సభ్యులు కంభంపాటి పుల్లాచారి,కమిటీ సభ్యులు,ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాటేపల్లి ఆధ్వర్యంలో... ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



## ఎంబిబిఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం,ఆర్థికసాయం

## అయ్యప్పస్వాములకు మహా అన్నదానం

కల్లూరు అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు కల్లూరు ప్రధాన సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్యవైశ్య జిల్లా కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచారు. పొంగులేటి జన్మదినం సందర్భంగా క్యాంప్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి పిలుపుమేరకు సహాయ కార్యక్రమాలు ,అయ్యప్పలకు మహాన్నదానం నిర్వహించారు. పొంగులేటి పుట్టినరోజు సందర్భంగా నీట్ లో అత్యధిక మార్కులు సాధించి,ఎంబిబిఎస్ సీట్లు సాధించిన శాంతినగర్ కు చె ందిన తేళ్లపుట్ట ఉదయ్ కిరణ్, కొత్తపల్లి స్వరూప,ఖమ్మంపాటి స్నేహ,నల్లగట్ల సాయి మహతి లను శాలువాతో ఘనంగా సన్మానించి,వారి వైద్య విద్యకు ఆర్థిక సాయం అందించారు. ఒక్కొక్క విద్యార్థికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు భవిష్యత్తులో అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్కినేని రమేష్ యాస వెంకటేశ్వరరావు పోచారం రమేష్ మట్టూరి జనార్ధన్. మాజీ ఎంపీటీసీ కొండూరు కిరణ్,దామాల రాజు,ఉబ్బన శ్రీనివాసరావు,మాజీ వార్డ్ మెంబర్ అఫ్రోజ్, కల్లూరు బీసీ సంఘం అధ్యక్షులు బయ్యారపు నరేంద్ర,నాయకులు మదినేని లోకేష్,రాళ్ల బంజర ప్రసాద్,బొడిమల్లే కృష్ణారెడ్డి,చందు నాయక్,మత్తెబోయిన నాగరాజు,కన్నా రవి చెన్నూరు ఉపేంద్ర,బొజ్జయి,ఉబ్బన ఏసు, అషు,ప్రసాద్ పండు,తదితరులు పాల్గొన్నారు.



# కారేపల్లిలో ఘనంగా పొంగిలేటి జన్మదిన వేడుకలు.

## మహా అన్నదాన కార్యక్రమం.

## అధిక సంఖ్యలో పాల్గొన్న అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు.

## రక్తదానం చేసిన పిఎస్ఆర్ యూత్ నాయకుడు

## తొమ్మిది సార్లు రక్తదానం చేసిన సురేష్









కారేపల్లి , అక్టోబర్28, ప్రజా జ్యోతి:సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో సోమవారం తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మండల నాయకులు ఆధ్వర్యంలో కారేపల్లి బస్టాండ్ సెంటర్లో బాణాసంచా పేల్చి పొంగులేటి కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు రక్తదానం చేశారు.

తర్వాత మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పొంగులేటి పేదల పక్షపాతి, ఆపదలో ఉన్నటువంటి వారికి ఆపద్బాంధవుడు, ప్రజల మన్ననలు పొందుతున్నటువంటి మహా గొప్ప నాయకుడు ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని మాదారం గ్రామానికి చెందిన పిఎస్ఆర్ యూత్ జిల్లా నాయకులు ముత్యాల సురేష్ రక్తదానం చేసి తన అభిమానాన్ని చాటుకున్నాడు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం కారేపల్లి లో ప్రధాన అనుచరుడు ఇమ్మడి తిరుపతిరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకలలో ముత్యాల సురేష్ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానాన్ని చేశారు. ఈ సందర్భంగా ముత్యాల సురేష్ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి తన కుటుంబ సభ్యుడిగా భావిస్తానని ఇప్పటికే శ్రీనివాస్ రెడ్డి కోసం 9 సార్లు రక్తదానం చేసినట్లు పేర్కొన్నారు. వైకాపాలో ఉన్న సమయం నుండి శ్రీనివాసరెడ్డి తో ప్రత్యేకమైన అనుబంధం ఉందని, కారేపల్లి క్రాస్ రోడ్ లో తన దుకాణాన్ని సైతం స్వయంగా శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి అభినందించిన విషయాన్ని గుర్తు చేశారు. తన జీవితంలో చివరి వరకు శ్రీనివాస్ రెడ్డి వెన్నంటే ఉంటానని ఆయన పైన ఉన్న అభిమానాన్ని వివరిస్తూ ఆనందాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, బానోతు రామ్మూర్తి నాయక్, భానోతు దేవల నాయక్, నర్సింగ్ శ్రీనివాసరావు, అడప పుల్లారావు, అలోత్ ఈశ్వరి నందరాజు, ఉమ్మడి రమాదేవి, ఆదెరల స్రవంతి, మల్లెల నాగేశ్వరరావు, గమిడి నరసింహారావు, పొట్టకాయల శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, గుగులోతు శ్రీను, షేక్ మజిద్ పాషా, ఎండి యాకూబ్ అలీ, గోపాల్, చెరుకూరి వెంకటేశ్వర్లు, గుడిపూడి నరసయ్య, సాయిన్ని తిరుపతయ్య, తోగర శ్రీనివాసరావు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి యువసేన కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జననేత శీనన్నకు భగవంతుడు నిండా నూరేళ్లు ఆయుష్షు ఇవ్వాలి

## మండల కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు


## ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు చావ శివరామకృష్ణ.



తిరుమలాయపాలెం, అక్టోబర్ 28, ప్రజా జ్యోతి : ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది సహాయ సహకారాలు అందిస్తున్న తెలంగాణ ముద్దుబిడ్డ, ప్రజల హృదయాల్లో కొలువుదీరిన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పాలేరు శాసనసభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు భారీ సంఖ్యలో జన్మదిన వేడుకలకు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చావా శివరామకృష్ణ హాజరై అందరి సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం భారీ ర్యాలీ మధ్య వైద్య విధాన పరిషత్ చేరుకొని వైద్యులు, సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేశారు, అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు, అనంతరం చావా శివరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆయన చేసే ప్రతి పని విజయవంతం కావాలని భగవంతుని ప్రార్థిస్తూ శీనన్న పై ఉన్న తమ అభిమానాన్ని చాటుకున్నాడు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర క్యాబినెట్ మంత్రుల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, గంధ్ర గోపాలరావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్, మండల నాయకులు మిరియాల విక్రమ్ రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి, తాటికొండ కిరణ్, పోట్ల కిరణ్, బత్తుల రవికుమార్, మండల యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్, గుగ్గిళ్ళ అంబేద్కర్, సిరిగద్దే ఉపేందర్, కొలిచలం వెంకటేశ్వర్లు, కొమ్ము భాస్కర్, పర్వతనేని నాగులు, జడల రమేష్, మహేష్, తిమ్మడి వెంకట్, రావూరి యాకోబ్ రావు, షేక్ జానీ, సలీం, దొడ్డ గురవయ్య, బెల్లం రాము, వెన్నం సుధాకర్ రెడ్డి, పత్తి నాగేశ్వరరావు, పోట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తి కి ఎక్సలెంట్, అడ్మినిస్ట్రేషన్ జాతీయ స్థాయి అవార్డు.





సత్తుపల్లి అక్టోబర్28 ప్రజా జ్యోతి. : మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల జాతీయ అవార్డు స్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఊటుకూరి శేషారత్నకుమారి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండియా ఎలైట్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్స్టిట్యూషనల్ ఎక్సెన్స్ అవార్డు అండ్ కాన్ఫరెన్స్ 2024 వారి సౌజన్యంతో ఎక్సెంట్ అడ్మినిస్ట్రేషన్ క్వాలిటీ ఎడ్యుకేషన్ అండ్ ప్లేస్ మెంట్స్ 2024 ద్వారా అవార్డు లభించిందని అన్నారు. అవార్డు బెంగళూరులో అందుకున్నానని అవార్డురావడం కళాశాలకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 23 సంవత్సరాలు నుండి సమాజం పట్ల, అంచలంచెలుగా నిబద్ధత తో, విద్య,సామాజిక కార్యక్రమాలలో సేవలందిస్తూ గుర్తింపుగా అవార్డు రావడం మరింత బాధ్యతలు పెంచిందన్నారు. అవార్డు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సి ఆర్ చంద్రశేఖర్ చేతులు మీదుగా తీసుకోవడం మా అదృష్టం అన్నారు. గతంలో కూడా మా కళాశాలకు సేవా రత్న అవార్డు వచ్చిందని గుర్తు చేశారు. ఈ అవార్డు రావడానికి అనేక విషయాలను పరిగణలోనికి తీసుకొని ఇచ్చారని,ముందు ముందు ఇంకా బాధ్యత తోటి విద్యార్థుల భవిష్యత్ మెరుగైన పునాదులు వేస్తామని అన్నారు. ఈ అవార్డు రావడం పట్ల ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్స్ అధినేత, రాజ్యసభ సభ్యులు, కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, ఉపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ బండి అన్విద కళాశాల అధ్యాపకులకు అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,వివిధ విభాగాల అధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపిన తల్లాడ నాయకులు..



తల్లాడ, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్): తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని తల్లాడ మండల కాంగ్రెస్ నేతలు శనివారం హైదరాబాదులోని సెక్రెటరీయట్ లో మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిశారు. పొంగులేటి జన్మదినం సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి వారు స్వీట్లు తినిపించారు. అనంతరం మంత్రి పొంగులేటితో పాటు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురాంరెడ్డిని శాలువాలు పూలదండలతో సన్మానించి సత్కరించారు. పొంగులేటి వారిని పేరుపేరునా పలకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర సర్పంచుల పోరం ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారపోగు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నేతలు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, దుండేటి కేశవరెడ్డి, బానోతు నరసింహారావు, తదితరులు ఉన్నారు.

# తల్లాడలో ఎమ్మెల్యేకు స్వీట్ తినిపించిన బొడ్డు వెంకటేశ్వరరావు ..



తల్లాడ, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్): తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా తల్లాడలో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, మాజీ ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొంగిలేటి జన్మదిన వేడుకలు.



## మంత్రి శీనన్న కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దంపతులు...మట్టా.

సత్తుపల్లి అక్టోబర్28 ప్రజా జ్యోతి. : తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ,గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను,సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అందరికీ స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖమ్మం జిల్లా అంటే ప్రత్యేక స్థానం అని, ముగ్గురు మంత్రులు ఉన్నా ముచ్చటైన మన జిల్లా కు ఎటువంటి లోటు రానివ్వరని, రాష్ట్రంలోని మన జిల్లాలో అత్యధిక స్థానాలు గెలిపించిన ఘనత మనదేనని, అలాంటి ముఖ్యమైన వ్యక్తి శీనన్న జన్మదిన పండుగ జరుపుకోవడం మనందరి అదృష్టమని అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. మన ఖమ్మం జిల్లా అంటే సీఎం రేవంత్ రెడ్డికి మంచి అభిమానమని,మన జిల్లాకు ఎటువంటి లోటు లేకుండా చూసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చల్లగుండ్ల నరసింహారావు, ఉడత నేని అప్పారావు,గాదె చెన్నారావు,కమల్ పాషా,గ్రాండ్ మౌలాలి,తోట సుజలా రాణి,చల్లారి వెంకటేశ్వరరావు,శివ వేణు,గొర్లమారి మోహన్ రెడ్డి,రఫీ, యూనిస్, మణి ,గణేష్,అజయ్,వంగరి రాకేష్,భరత్ కుమార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐఎంఏ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ బొల్లికొండ

## అభినందించిన పలువురు ప్రముఖులు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా ఖమ్మంకు చెందిన డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ కోటి సెంటర్ లోని ఐఎంఏ హాల్ లో ఐఎంఏ రాష్ట్ర కమిటీ సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. కూసుమంచి మండలం చేగమ్మ గ్రామానికి చెందిన శ్రీనివాసరావు తన తండ్రి బొల్లికొండ నాగయ్య ప్రభుత్వ ఉద్యోగి అయినందున వారు ఖమ్మంలో నివాసం ఉన్నారు. కాకతీయ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ విద్యనభ్యసించి ఆ తర్వాత పీజీ పూర్తి చేశారు.ఒదిగి ఎదుగుతున్న డాక్టర్ శ్రీనివాసరావు 1999లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా బాధ్యతలు చేపట్టి. ఆర్థో స్పెషలిస్ట్ గా వైద్య సేవలు అందించారు. ఆ తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ ఎంఓగా నాలుగు సంవత్సరాలు విశేషమైన సేవలు అందించి ప్రభుత్వ జిల్లా ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడిగా జిల్లా అధ్యక్షులుగా విశేషమైన సేవలు అందించారు. 2000 సంవత్సరంలో జిల్లా ఐఎంఏలో సభ్యుడిగా చేరి జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కమిటీలు మంచి పేరు సంపాదించారు. ఆ తర్వాత కాలంలో నాలుగు సంవత్సరాల పాటు ఐఎంఏ జిల్లా కార్యదర్శిగా పనిచేసే, ఆ తర్వాత ఒక సంవత్సరం పాటు ఐఎంఏ జిల్లా అధ్యక్షులుగా సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వహించారు. తర్వాత వర్కింగ్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతూ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు. డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు సేవలను గుర్తించిన ఐఎంఏ రాష్ట్ర కమిటీ ఆదివారం జరిగిన ఆ కమిటీ సమావేశంలో నిర్వహించిన ఎన్నికలలో శ్రీనివాసరావు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడిగా పేద ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తూ సామాజికపరంగా తన సేవలను లైన్స్ క్లబ్ ద్వారా అందిస్తున్నారు. వైద్య పరంగా పేద ప్రజలకు సేవలు అందిస్తూ, ఐఎంఏ లో కీలక బాధ్యతలు నెరవేరుస్తూ ఖమ్మం లయన్స్ క్లబ్ సభ్యుడిగా చేరి పేద ప్రజలకు సామాజికపరంగా మరిన్ని సేవలు అందిస్తున్నారు. 2024లో ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా డాక్టర్ బొల్లికొండ బాధ్యతలు చేపట్టి ఇటీవల కాలంలో మున్నేరు వరద ముంపుకు గురైన ఖమ్మం ప్రజలను తమ అక్కున చేర్చుకున్నారు. ప్రాథమికంగా వారికి కావలసిన నిత్యావసర సరుకులను, దుస్తులను అందించి తన మానవీయతను చాటుకున్నారు. వైద్య పరంగా సామాజికపరంగా పేద ప్రజలకు అండగా నిలిచి అనేక రకాల సేవలు అందిస్తూ, విద్యాపరంగా రామకృష్ణ విద్యాలయం కమిటీ సభ్యుడిగా తన సేవలను అందిస్తున్నారు.

పలువురి ప్రముఖుల అభినందనలు... ఎదిగి ఒదుగుతూ, ఒదిగి ఎదుగుతున్న డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు ఐఎంఏ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా ఎన్నిక పట్ల పలువురు ప్రముఖులు ఆయనను అభినందించారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ రవీంద్ర రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ కే ప్రసాద్ రావు, ఖమ్మం ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ ఎలమంచిలి రవీంద్రనాథ్, డాక్టర్ గురునాథం, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, ఐఎంఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ జగదీష్, కమిటీ సభ్యులు డాక్టర్ రెహానా బేగం ఖమ్మం కు చెందిన పలువురు ప్రముఖ వైద్యులు శ్రీనివాసరావును అభినందించారు. లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వై ప్రభాకర్ రెడ్డి, ఎక్స్ లయన్ జిల్లా గవర్నర్ డాక్టర్ రాఘవరెడ్డి, రీజినల్ జోనల్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్రరావు, ఖమ్మం లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్ తదితరులు డాక్టర్ బొల్లికొండను అభినందించారు.

# ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షునిగా పసుమర్తి





కల్లూరు అక్టోబర్,28(ప్రజా జ్యోతి):తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నియమావళి ప్రకారం 2024-26 వ సంవత్సరానికి ఎన్నికల నోటిఫికేషన్ లో భాగంగా సోమవారం నామినేషన్లు స్వీకరించడం జరిగింది.ఒక నామినేషన్ మాత్రమే రావటం వలన పసుమర్తి చందర్రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు దోసపాటి వెంకటేశ్వం రావు,చారుగుళ్ళ శ్రీనివాసరావు ప్రకటించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నియమావళి ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు జిల్లా అధ్యక్షుడు ఎన్నికలు జరుగుతాయి.రొటేషన్ ప్రకారం ప్రస్తుతం ఖమ్మం రెవెన్యూ డివిజన్కు సంబంధించిన వనమా వేణుగోపాలరావు అధ్యక్షుడిగా ఉన్నారు.2024-26 సంవత్సరానికి గాను కల్లూరు రెవెన్యూ డివిజన్ కు కేటాయించడం జరిగింది.కల్లూరు రెవెన్యూ డివిజన్ నుంచి పసుమర్తి చందర్రావు ఒక్కరు మాత్రమే నామినేషన్ వేయడం జరిగింది.పసుమర్తి చందర్రావు ఎన్నిక పట్ల ఖమ్మం జిల్లాలోని 21 మండలాల అధ్యక్షులు,వారి కార్యవర్గం,పలువురు ఆర్యవైశ్యులు అభినందనలు తెలియజేయడం జరిగింది.పసుమర్తి చందర్రావు కల్లూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గాను,తెలుగుదేశం పార్టీలో జిల్లా నాయకుడిగాను,ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో జిల్లా నాయకు డిగాను,



వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరావు శిష్యుడి గాను ఉన్నారు.ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన పసుమర్తి చందర్రావును తుమ్మల నాగేశ్వరావు మరియు మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు ఆయనకి పుష్పగుచ్ఛ మిచ్చి శాలు వాలతో ఘనంగా సన్మానించారు.

# సిపిఎం తిరుమలాయపాలెం మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొమ్ము శ్రీను

తిరుమలాయపాలెం, అక్టోబర్ 28, ప్రజా జ్యోతి : తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జరిగిన సిపిఎం మండల బాడీ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శిగా కొమ్ము శ్రీను రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, దీనిని పురస్కరించుకొని సిపిఎం నాయకులు మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పుట్టిన కొమ్ము శ్రీను చిన్నతనము నుంచి విద్యార్థి ఉద్యమాల వైపు ఆకర్షితులై విప్లవ భావాల వైపు ఆకర్షితులై ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో కీలక పాత్ర వహించి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శిగా, పార్లర్ డివిజన్ కార్యదర్శిగా, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా అనేక ఉద్యమాలు నిర్వహించి విద్యార్థి లోకంలో చెరగని ముద్ర వేసుకున్నాడు అనంతరం డివైఎఫ్ఐ మండల కార్యదర్శిగా, డివైఎఫ్ఐ డివిజనల్ కార్యదర్శిగా యువతీ యువకుల సమస్యలపై పోరాడారు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్య నిఘా తన సేవలను అందించారు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఆరు అరుణ్ కుమార్ నాయకత్వంలో జాన్ వెస్లీ సారథ్యంలో అనేక ఉద్యమాలలో పాల్గొన్నాడు, పాలేరు నియోజకవర్గంలో ప్రతి దళిత వాడను సందర్శించి దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పైన పోరాడారు ఖమ్మం జిల్లాలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం నిర్వహించిన కెవిపిఎస్ సైకిల్ యాత్రలో భాగంగా 75 రోజులపాటు తమ్మినేని తో యాత్రలో పాల్గొని విజయవంతం చేశారు ఉద్యమంలో భాగంగా ప్రభుత్వాలు కొమ్ము శ్రీను పై అక్రమ కేసులు బనాయించి



నాలుగు సార్లు వరంగల్ సెంటర్ జైలుకు వెళ్లడం జరిగింది, అనేక అక్రమ కేసులు పెట్టిన అయన వెనుతిరగకుండా మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ సమస్యల పరిష్కారం కోసం కృషిచేశారు, జల్లేపల్లి ఎంపీటీసీగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి చెందిన అధైర్య పడకుండా మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధిగా నాలుగుసార్లు ఎన్నికయి గ్రామపంచాయతీలో సిపిఎం ప్రతి పక్ష నాయకుడిగా వ్యవహరిస్తున్నారు గ్రామంలో అభివృద్ధి కోసం అహ ర్నిశలు కృషి చేస్తున్నారు ఉద్యమాలే ఊపిరిగా ఎర్రజెండా స్ఫూర్తితో మం డలంలో ప్రజా ఉద్యమం నిర్మిం చాలని కోరుకుంటున్నాము సిపిఎం మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొమ్ము శ్రీను కి సిపిఎం మాజీ ఓల్డ్ టైమర్ పప్పుల శ్రీనివాసరావు, న్యాయవాది టెంకటి వెంకటేశ్వర్లు, తాత కరుణాకర్ పద్మనాభుల నారాయణరావు, చిట్టెం న్యూస్ కరుణాకర్ రెడ్డి, పద్మనాబుల సుధాకర్, కొమ్ము నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.

# పొంగులేటి పై ఉన్న అభిమానాన్ని చాటుకున్న - జెన్నారెడ్డి నరసింహారెడ్డి

పెనుబల్లి, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి: ఖమ్మం జిల్లా కల్లూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం పెనుబల్లి మండలం వియం బంజర గ్రామానికి చెందిన జన్నారెడ్డి నరసింహారెడ్డి పొంగులేటి పై తనకున్న అభిమానాన్ని ప్రజల ముందు ఇలా చాటుకున్నారు.

1)ఖమ్మం జిల్లా ప్రజల హృదయాలను బంధించిన నాయకుడు.

2)ఇచ్చిన మాట తప్పని శ్రీరామచంద్రుడు.

3) ప్రజాబలంలో బాహుబలిని మించిన నాయకుడు.

4) పేదవాడికి సహాయం చేయుటలో కర్ణుడిని మించిన దాత.

5) ప్రజలు అడిగిన న్యాయమైన కోరికలను లేదు అనకుండా తీర్చే మాట తప్పని హరిశ్చంద్రుడు.

6)రాజకీయ వారసులు లేకున్నా ప్రజలలో మమేకమై ప్రజల మనోభావాలు గుర్తించగలిగి ప్రజలందరినీ ఒకే తాటి మీద నడిపించగలిగిన ధర్మరాజు లాంటివాడు.

7)రాజకీయ కుటుంబం నుంచి రాకున్నా సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు సాధన చేసి మంత్రి పదవి సంపాదించిన రాజకీయ గురువు లేని ఏకలవ్యుడు.

8) ఎవరు ఎన్ని చేసినా ఆలోచించి బుద్ధి బలమైన వ్యూహంతో ముందు ఒకసారి ప్రత్యర్థులపై అర్జునుడిలా యుద్ధం చేసే సవ్యసాచి.

9) అక్రమముగా ఒకరి సొత్తును తీసుకొనకుండా న్యాయమైన వ్యాపారాలు చేసుకుంటూ న్యాయ సంపాదనలో ఇతరులకు మార్గదర్శి గా నిలిచిన కుబేరుడు.

10) తనకు పొరపాటున ఇతరులపై కోపం వచ్చినా తన మనసులోని మర్మమును తనలోనే ఉంచుకుంటూ పాండవులకు సహాయపడిన కృష్ణుడి లాంటివాడు

11) పొగడ్తలకు తన మనసులో ఏమున్నదని తెలుసుకోగలిగిన వారు



లేరు సముద్రం అడుగు భాగం తెలుసుకోలేని విధంగా సముద్రుడులా ఉండే నాయకుడు.

వారే...!

రెవెన్యూ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

శిరిడి సాయినాధుని ఆశీస్సులతో, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల అభిమానంతో నిండు నూరేళ్లు చిరునవ్వు చెదరకుండా ప్రజలకు సహాయపడే మీకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆ భగవంతుని ఆశీస్సులు మీపై ఎల్లవేళలా ఉండి, మీరు కోరుకున్న కోర్కెలు నెరవేరాలని కోరుకునే... మీ అభిమాని

జె. నరసింహారెడ్డి

# జే.వి.యర్ ఓసి లో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు.



సత్తుపల్లి అక్టోబర్28 ప్రజా జ్యోతి. : సత్తుపల్లి జెవిఆర్ ఓసి లో కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు,రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం సింగరేణిలో ఘనంగా నిర్వహించారు. ఫిట్ సెక్రెటరీ ఎన్.రామారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, సింగరేణి కార్మికులందరూ కలిసి ఆయన శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహెూన్నత వ్యక్తికి జన్మదిన శుభాకాంక్షలు జరుపుకోవటం ఎంత అదృష్టమని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే వ్యక్తి అని,సింగరేణి సమస్యలు సానుకూలంగా స్పందించి తీర్చిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు బ్రాంచ్ సెక్రెటరీ బట్టి విక్రమార్క, జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్,సమ్మయ్య,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటేశ్వరరావు, ఐ.వి.రెడ్డి,సురేష్ పొట్టి కిరణ్.కాటమనేని శ్రీధర్,తిరుమలరావు, బాలకృష్ణ,రమేష్,రాజేందర్, రామచంద్రయ్య, వెంకటేశ్వర్లు,సతీష్ కుమార్, మురళీకృష్ణ,అజీజ్,శ్రీకాంత్, రషీద్, వెంకటస్వామి, సక్రు,హైదర్ అలీ,శ్రీధర్ ఇతర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వి తప్పుడు ఆరోపణలు

**హైదరాబాద్ :** మాజీ సీఎం కేసీఆర్, ఆయన కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోకుండా చేసేందుకే తప్పుడు ఆరోపణలు చేశారని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరో?పించారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉంటే అన్నీ పక్కన పెట్టి అనవసరమైన విషయాలపై ప్రభుత్వం శ్రద్ధ చూపుతోందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి డెవలప్మెంట్ పక్కన పెట్టి డివెర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులు పార్టీ చేసుకుంటే రేవ్ పార్టీ, డ్రగ్స్ దొరికాయని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీపై బట్ట కాల్చి వేయడమే కాంగ్రెస్, బీజేపీ పార్టీల వైఖరి అని విమర్శించారు.

## పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**రాజన్న సిరిసిల్ల :** జిల్లా కేంద్రంలో ఉత్సాహభరితంగా కొనసాగిన 2కె రన్ ఉత్సాహకంగా పాల్గొన్న పోలీస్ అధికారులు,సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు,వాకర్స్. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణం బతుకమ్మ ఘాట్ నుండి గాంధీ,అంబేద్కర్ చౌరస్తా మీదుగా బతుకమ్మ ఘాట్ వరకు 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం వివిధ కార్యక్రమలు చెపడుతున్నామని,అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని, ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని చెప్పారు.ప్రతీ ఒక్కరి ఆరోగ్య రక్షణకు వ్యాయామం చేయడం ముఖ్యమని, మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉండడానికి వాకింగ్,వ్యాయామం, యోగ ప్రతి నిత్యం చేయాలన్నారు.

# వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు...!





-మొదటిపేజీ తరువాయి

శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు.

### ఖమ్మం, కూసునుంచి క్యాంపు కార్యాలయాల్లో

మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మద్దినేని బేబి స్వర్ణకుమారి, బాణోతు విజయబాయి, గుమ్మా రోశయ్య, హరినాథబాబు, కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, కొప్పుల అశోక్, కొంగర జ్యోతిర్మయి, కీసర పద్మజా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, పంతులు నాయక్, భీమనాథుల అశోక్ రెడ్డి, లింగాల రవికుమార్, గురుప్రసాద్, మియాభాయ్, కిలారు మనోహర్, ఉమ్మినేని కృష్ణ, కానుగుల రాధాకృష్ణ, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సహా వందలాది మంది పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జెండా ఊపి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో దుంపల రవికుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు.

### ఖమ్మం, పాలేరు నియోజకర్గాల్లో.

ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. రామన్నపేటలో బండి మనోజ్ ఆధ్వర్యంలో బొమ్మస్వామి గుడి వద్ద రక్తదాన శిబిరాన్ని, దానవాయిగూడెంలో చల్లా కృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఖమ్మం కైకొండాయిగూడెంలో నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిరాలను చేపట్టారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో సురేష్ నాయక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని, రాజీవ్ గృహకల్పలో రూరల్ మండల కమిటీ, పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా మిషనరీ చారిటీలో అన్నదాన కార్యక్రమం జరిపారు. ఖమ్మంలోని జీవన సంధ్యా వృద్ధాశ్రమం, అన్నం ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. బోనకల్, ముదిగొండ మండలాల్లోనూ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కల్లూరు మండలం నారాయణపురంలో పొంగులేటి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు వస్త్రాల పంపిణీ, పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిధంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీల ముగింపు రోజున విజేతలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు.





